రైళ్ల హాల్టింగ్ ఎత్తివేత

కాజీపేట, జనవరి 31 : కాజీపేట-బల్లార్షా సెక్షన్‌లోని రెండు రైల్వే స్టేషన్లలో పలు ప్రయాణికుల రైళ్ల హాల్టింగ్‌ను గురువారం నుంచి కొన్ని రోజుల పాటు ఎత్తివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, రేచిని స్టేషన్లలో మూడోలైన్ పనులను చేపడుతున్నందున 1 నుంచి 19 వరకు ఈ స్టేషన్లలో కాజీపేట-సిర్పూర్ టౌన్ మధ్య నడిచే (17003), బల్లార్షా-కాజీపేట మధ్య నడిచే(17004) రామగిరి రైలు, హైదరాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్-సికింద్రాబాద్ మధ్య నడిచే (17011/17012) కాగజ్‌నగర్ (ఇంటర్‌సిటీ) ఎక్స్‌ప్రెస్ రైలు, భద్రాచలం రోడ్డు-సిర్పూర్ టౌన్-భద్రాచలం రోడ్డు మధ్య నడిచే (17033/17 034) సింగరేణి, సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య నడిచే (17233/17234) భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌ను ఎత్తి వేస్తున్నామన్నారు. ప్రయాణికులు గమనించాలని కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Kotha Roja, W/o: Vamshi, Age: 30 years, Occ: House hold/Business, R/o: H.No. 2-44, Koppur village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the piece and parcel of house admeasuring H.No. 1-60G to extent of 435.72 Square yards, RCC house plinth area 706.46 Square feet's, within the boundaries
North: GP Road
South: House of Arukala Shankar
East: House of Gadda Devaiah
West: Open place of Gadda Sadanandam
Is situated at Koppur village Bheemadevarapally mandal of Hanamakonda dist.
Date: 31-01-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : HUZURABAD
O.S No. 191 of 2021

Between:
Ellandula Ravi and 4 others ....plaintiffs
AND
Namindla Mariya and 3 others ...Defendants
To
Namindla Mariya, W/o. Telia, Aged about 46 years, Occ: H.No. 1-95, Jawahar colony, Waddepalli, Komatipalli Village of Hasanparthy Mandal of Hanumakonda District.

WHERE AS the above named plaintiffs has instituted a suit against you for suit against you, Your are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some person, able to answer all such question, on the 19-02-2024 at 10-30 Hrs, to answer the Claim, and you are here by directed to produce in that day all the documents upon which you intend to rely in support of your defense.
Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence
Given as per the orders in 1. A No. 4042 of 2023 in O.S No. 191 of 2021 this summons has been issued to the Defendant No.1.

// By order of Hon'ble Court //
Sd/- **KANKANALA AMARENDER REDDY**
Advocate (AP/0644/2005) Counsel for the plaintiffs
H.No. 12-252, Kakatiya Colony Huzurabad,
(Vill & Mandal Karimnagar District Cell: 9441700956

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428

CHANGE OF NAME

★I, **THONUPUNOORI PRABHAKAR** (New Name) previously **THONUPNOORI PRABHAKAR** (Old Name), S/o MALLAIAH. R/o. H.No. 11-23-2367/7, Navayuga Colony, Deshaipet Road, Warangal District. T.S. and solemnly declare.
NTW-16895

★I, **AYESHA SIDDIQUA, R/o. 31-3-757/1/501,** MPSR Towers, F.No. 501, Parimala Cly., Waddepally, Hanamkonda Warangal-Urban-506 370. Changed My Name As AYESA SIDDIQI, W/o. Moosa Khan.
NT-319681

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618
9182777213 WARANAGAL
9182777556
9182777557
9182777558 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్
- బీజేపీని ఓడించకపోతే హక్కులుండవ్ : సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యుడు జీవీ రాఘవులు

నగరంలో కార్మిక మహా ర్యాలీ తీస్తున్న సీఐటీయూ నాయకులు

నయీంనగర్, జనవరి 31 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని, కార్మిక, కర్షకుల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న ప్రధాని నరేంద్రమోదీని గద్దె దింపాలని సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ పిలుపు నిచ్చారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో బుధవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య అధ్యక్షతన సభ జరిగింది. అంతకుముందు వేయిస్తంభాల దేవాలయం నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తపన్‌సేన్ మాట్లాడుతూ.. మోదీ విద్వేష, మత రాజకీయాలు చేస్తుండడంతో ప్రజల జీవితాలు సంక్షోభంలో కూరుకు పోయాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఫాతిమానగర్‌లోని బాలవికాసలో ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు సీఐటీయూ ఆలిండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగనున్నట్లు తెలిపారు. అంతకుముందు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించక పోతే దేశంలో హక్కులుండవన్నారు. ప్రశ్నించే కవులు, మేధావులు, ఉద్యమకారులను జైల్లో పెట్టించారన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా, వరవరావుల ఆరోగ్యం బాగా లేకపోయినా జైళ్లలో వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ ఆలిండియా కోశాధికారి సాయిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్, కార్యదర్శులు వెంకటేశ్, రాగుల రమేష్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్‌రెడ్డి, రజిత, చక్రపాణి, చుక్కయ్య, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

సమాజసేవకు పాటు పడాలి

భీమదేవరపల్లి, జనవరి 31 : పదవీ విరమణ పొందిన ప్రజా ప్రతినిధులు సమాజ సేవకు పాటు పడాలని జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో భాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించాలి

పోచమ్మమైదాన్, జనవరి 31 : పన్నులు చెల్లించకుంటే రెడ్ నోటీసులు జారీ చేస్తామని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వానా భాషా ఆదేశించారు. వరంగల్‌లోని గోపాలస్వామి ఆలయ ప్రాంతంలో పన్నుల వసూలు తీరును క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు.

అగ్నిప్రమాదం

పోచమ్మమైదాన్, జనవరి 31 : వరంగల్ బట్టల బజార్‌లోని మమత మ్యాచింగ్ సెంటర్‌లో మంగళవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించింది. నిర్వాహకులు దుకాణానికి తాళం వేసిన తర్వాత అకస్మాత్తుగా బట్టలకు నిప్పంటుకొని దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న వరంగల్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.15 లక్షల ఆస్తినష్టం వచ్చినట్లు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

భీమదేవరపల్లి, జనవరి 31 : మండలంలోని కొత్తకొండకు చెందిన రాచకొండ రాజు (35) నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజు కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది జనవరి 25న నిద్రమాత్రలు మింగాడు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్‌కు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాజు బుధవారం మృతి చెందాడు. రాజుకు భార్య సబిత, కొడుకు, కూతురు ఉన్నారు.

స్టెమ్ పార్క్‌కు గురుకుల విద్యార్థుల ఎంపిక

మడికొండ, జనవరి 31 : డిసెంబర్ 6న హైదరాబాద్‌లో నిర్వహించిన స్టెమ్ స్పార్క్ ఇన్నోవేషన్ ఫెస్ట్-2023-24లో పుట్ స్టెప్ ఎలక్ట్రిసిటీ జనరేటింగ్ సిస్టం ప్రాజెక్ట్‌ను గురుకులం పదో తరగతి విద్యార్థులు ప్రదర్శించి, మొదటి 5వ స్థానంలో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మల్లారెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 1న బెంగళూరులోని ఇంటర్నేషనల్ సెంటర్లో జాతీయస్థాయి స్టెమ్ పార్కులో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. గైడ్ ఉపాధ్యాయురాలు జ్యోతి, విద్యార్థినులు ఆర్ శృతి, ఎల్ రమ్యను బుధవారం ప్రిన్సిపాల్ అభినందించారు.

అక్రమ నిర్మాణం తొలగిస్తున్న సిబ్బంది

బెస్తం చెరువులో అక్రమ నిర్మాణాల తొలగింపు

గిర్మాజీపేట, జనవరి 31 : గ్రేటర్ వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ కట్టడాలను బల్దియా పట్టణ ప్రణాళికా అధికారులు బుధవారం తొలగించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని తిమ్మాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలోని బెస్తం చెరువులోని ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ఇరిగేషన్ అధికారులు సూచించిన అనధికార కాంపౌండ్, జేపీఎన్ రోడ్డులో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కట్టడాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి, డీఆర్డీఓ అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

కన్నూరులో నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

కమలాపూర్, జనవరి 31 : కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం శంభునిపల్లి, కానిపర్తి, దేశరాజ్‌పల్లి, కన్నూరు గ్రామాల్లో నూతన జీపీ భవనాలు, మహిళా సంఘాలు, వెలమ సంఘం భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నూతన జీపీ భవనాల నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తున్నా పంచాయతీ భవనాలను ప్రారంభించేందుకు మంత్రి హాజరుకాకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గంలో రెండు వందల్లోపు యూనిట్ల వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించొద్దని సూచించారు. విద్యుత్ అధికారులు బిల్లులు చెల్లించాలని అంటే ముఖ్యమంత్రి మాట్లాడిన వీడియోలను చూపించాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పుల్లూరి రాంచందర్‌రావు, రమేశ్, రవీందర్‌రెడ్డి, ఎంపీపీ రాణి, జడ్పీటీసీ కల్యాణి, ఎంపీటీసీలు భాస్కర్‌రావు, శైలజ, సింగిల్ విండో చైర్మన్ సంపత్‌రావు, వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, నాయకులు సత్యనారాయణరావు, శ్రీకాంత్, లక్ష్మణ్‌రావు, నవీన్ పాల్గొన్నారు.

నూతన చట్టాలను అధ్యయనం చేయాలి

పరకాల, జనవరి 31 : కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించిన నూతన చట్టాలను న్యాయవాదులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని పరకాల కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శాలిని లింగం అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన చట్టాల పుస్తకాలను రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్దన్ అందించగా, జడ్జి న్యాయవాదులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో వస్తున్న మార్పులు, ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా భారత ప్రభుత్వం నూతన చట్టాలను రూపొందించిందన్నారు. కార్యక్రమంలో పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒంటేరు చంద్రమౌళి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రుధిర, న్యాయవాదులు భాస్కర్ రెడ్డి, గట్ల విజయపాల్ రెడ్డి, శ్రావణ్‌కుమార్, నరేశ్‌రెడ్డి, శంకర్, జగదీశ్వర్, రాజమౌళి, మేరుగు శ్రీనివాస్, సాబీర్, రమేశ్, రాహుల్, సురేశ్, భద్రయ్య పాల్గొన్నారు.

కౌలు రైతులను గుర్తించాలి

హనుమకొండ, జనవరి 31 : రాష్ట్రంలో కౌలు రైతులను ప్రభుత్వమే గుర్తించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. బుధవారం నక్కలగుట్టలోని హరిత హోటల్‌లో కౌలు రైతుల రాష్ట్ర సదస్సు సంఘం అధ్యక్షుడు హేమంతరావు, రాష్ట్ర అధ్యక్షుడు నెట్టెం నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ.. కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

గీసుగొండ, జనవరి 31 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. 21 గ్రామాల సర్పంచ్‌లకు మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసే అదృష్టం కొంత మందికే వస్తుందన్నారు. వార్డు సభ్యుడి నుంచి సర్పంచ్ వరకు ఐదు సంవత్సరాలు చేసిన సేవలను ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో వీరేశం, ఎంపీటీసీలు కోమల, కాయిత భిక్షపతి, గోపాల్, రజిత, సర్పంచ్‌లు దౌడు బాబు, మల్లారెడ్డి, రాజబోయిన రజిత, ప్రవంతి, సరోజన పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న డబుల్ ఇళ్లకు బిల్లులు ఇస్తాం

సంగెం : నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు బిల్లులు చెల్లిస్తామని ఎమ్మెల్యే రేవూరి అన్నారు. సంగెం రైతు వేదికలో బుధవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన వారు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరై నిర్మించుకుంటున్న వారికి బిల్లులు ఇస్తామని చెప్పారు. అనంతరం సర్పంచ్‌లను సత్కరించారు. ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో కొమురయ్య పాల్గొన్నారు.


సర్పంచ్ బాలిరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

వృద్ధులను గౌరవించాలి

అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

హనుమకొండ, జనవరి 31 : వృద్ధులను గౌరవించాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సీనియర్ సిటిజన్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రతి పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు సంస్కార్ వికాస్ యోజన ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు కేటాయించిన సీట్లలో వారే కూర్చునేలా డ్రైవర్లు, కండక్టర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పునరావాస కేంద్రాల్లో ప్రతి ఎంట్రీని తప్పనిసరిగా నమోదు చేయాలని, వారి స్థితిగతులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో రమేశ్, మెప్మా పీడీ భద్రూనాయక్, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఉమాశ్రీ, జిల్లా హాస్పిటల్ సర్వీస్ అధికారి గౌతమ్ హన్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, డిప్యూటీ ఆర్ఎం మాధవ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డీ నర్సయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి..

విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. హనుమకొండ జిల్లాలోని బీసీ వసతి గృహాల పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ, పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డీడీ రాంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రజినీకాంత్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

హనుమకొండ సిటీ, జనవరి 31 : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 126 ఉండగా, 79 సెంటర్లు జనరల్ కోర్సులకు, 11 సెంటర్లు ఒకేషనల్ కోర్సులకు ఏర్పాటు చేశామన్నారు. రెండు సెంటర్లో కలిపి 14,173 మంది విద్యార్థులు హాజరుకానున్నారని చెప్పారు. పరీక్షల పర్యవేక్షణకు 490 మంది ప్రభుత్వ, ప్రైవేట్ లెక్చరర్లకు ఎగ్జామినర్ డ్యూటీలు, 55 మంది డీవోలు, 86 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

'పది'లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

వరంగల్ డీఈవో వాసంతి

పోచమ్మమైదాన్, జనవరి 31 : ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో వాసంతి సూచించారు. వరంగల్ మట్టెవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి ఏర్పాటు చేసిన ఏబీసీ గ్రూపుల విద్యార్థులు శ్రద్ధగా చదివి, జీపీఏ 10/10 శాతం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌కుమార్, కోర్సు డైరెక్టర్ కే అరుణ, రిసోర్స్ పర్సన్‌గా వసుంధర, రమేశ్, ఎం వెంకటేశ్వర్లు, ఖలీం, ఎస్ సురేశ్, సీహెచ్ పరమేశ్వర్, ఎం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ట్యాక్స్ మేళాలో రెవెన్యూ సమస్యలు పరిష్కారం

గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

వరంగల్, జనవరి 31 : ట్యాక్స్‌మేళాలో రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్యాక్స్ మేళా శిబిరాన్ని సందర్శించారు. వినతుల స్వీకరణ విధానాన్ని పరిశీలించి మాట్లాడుతూ.. ప్రతి బుధవారం ట్యాక్స్ మేళా నిర్వహిస్తామన్నారు. గ్రేటర్ ప్రజలు ఆస్తి పన్నుకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అంతేకాకుండా ఆన్‌లైన్ సేవలు సీడీఎంఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మున్సిపల్ చట్టం ప్రకారం జూన్-డిసెంబర్ మధ్యలోనే పన్నులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కాగా, మేళాలో 13 అంశాలపై దరఖాస్తులు వచ్చాయని అదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆనంద్, ఐటీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- దశలవారీగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట రూరల్, జనవరి 31 : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లక్నేపెల్లిలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగు నీటి సమస్యలు ప్రజాపాలనలో ప్రజలు దరఖాస్తులు చేసుకున్న ప్రతి సమస్యను దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మోతె కళావతి, ఎంపీవో సునీల్‌కుమార్‌రాజ్, సర్పంచ్ రాంబాబుగౌడ్, ఏఈ శ్రీనివాస్, కార్యదర్శి అనిత పాల్గొన్నారు.

పత్తిపాకలో సీసీ రోడ్డు ప్రారంభం

నెక్కొండ : మండలంలోని పత్తిపాకలో 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ తన పదవీకాలంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణాధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, ఎంపీటీసీ వినయకుమారి, ఉప సర్పంచ్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

లక్నేపెల్లిలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

రక్తదానం ప్రాణదానంతో సమానం

ఖానాపురం : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం బుధరావుపేటలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఎల్లా గౌడ్, ఎంపీటీసీ లింగమ్మ, మురళి, లాల్‌సాహెబ్, ఉపేందర్ పాల్గొన్నారు.

కాశీబుగ్గ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

సమస్యల పరిష్కారానికి పోరాడుతాం..

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ చౌరస్తా, జనవరి 31 : ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడుతామని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పేర్కొన్నారు. బుధవారం 27వ డివిజన్ పరిధిలోని బాపూజీ విజ్ఞాన కేంద్రంలో డివిజన్ అధ్యక్షుడు యాకూబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీలను గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మాట మార్చుతుందని మండిపడ్డారు. ప్రజా సంక్షేమాన్ని మరచిపోతున్న కాంగ్రెస్‌ను ఎండగట్టడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

కాశీబుగ్గ : కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. బుధవారం 18వ డివిజన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఆధైర్యపడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాబు, నాయకులు మడిపల్లి లేమ్యూల్, ఎండీ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ నూతన రిజిస్ట్రార్‌గా మల్లారెడ్డి

హనుమకొండ చౌరస్తా, జనవరి 31 : కేయూ నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య మల్లారెడ్డిని నియమిస్తూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. దూరవిద్యా కేంద్ర సంచాలకులుగా ఆచార్య రామచంద్రం, యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా ఆచార్య సదానందం, పరీక్షల నియంత్రణాధికారిగా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆచార్యులుగా నరసింహాచారి, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య అమరవేణి, యూనివర్సిటీ పీజీ కళాశాల సుబేదారి, హనుమకొండ ప్రిన్సిపాల్‌గా ఆచార్య వరలక్ష్మి, వ్